

https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279


# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 131 పేజీలు : 4 వెల: రూ : 2 గురువారం, 18 జులై 2024

## రైతన్నల ఖాతాల్లోకి డబ్బు



అగ్రనేత న్యూస్ : తొలి ఏకాదశి రోజున.. తెలంగాణ రైతులకు నిజమైన పండగ లాంటి వార్త చెప్పింది రేవంత్ సర్కార్. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రుణమాఫీకి కాంగ్రెస్ రంగం సిద్ధం చేసింది. మరికొన్ని గంటల్లో నిధుల విడుదల ప్రక్రియ మొదలు కాబోతోంది. రైతుల ఫోన్లు టింగు.. టింగు మని మోగబోతున్నాయి. ఈ రుణమాఫీ ప్రక్రియను రాష్ట్రమంతా పండుగలా జరపబోతోంది హస్తం పార్టీ. ఇంతకీ ఎప్పటిలోపూ రుణమాఫీ ప్రక్రియ పూర్త–వుతుంది. 2లక్షల రుణమాఫీకి ఎన్ని నిధులు అవసరం అవుతాయి? ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అందులో ముఖ్యమైన హామీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసేందుకు సిద్ధమైంది రేవంత్ సర్కార్. గురువారం సాయంత్రానికి రూ. లక్ష లోపు రుణాల మాఫీ కోసం 7వేల కోట్లు విడుదల చేయనున్నారు. కాగా ఈ నెలాఖరులోగా లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేయనున్నామని, ఆగస్టు 15 నాటికి 2లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి రుణమాఫీ ప్రక్రియ పూర్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికే రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేసేందుకు చిత్తశుద్ధితో ముందుకు వెళు_న్నామని కాంగ్రెస్ చెబుతోంది. 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రైతులకు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తున్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఆగస్టు 15లోగా రు–ణమాఫీ పూర్తవుతోందని కాంగ్రెస్ ధీమాగా చెప్తోంది. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. ఇప్పుడు రాహుల్ గాంధీ మాటను గౌరవిస్తూ రు–ణమాఫీ చేస్తున్నామన్నారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే చేసి తీరుతారన్న నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని రేవంత్ అన్నారు. ఇక బీఆర్ఎస్‌పై కూడా ఈ సందర్భంగా రేవంత్ విమర్శలు కురిపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ 28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారన్నారు. కానీ ఈ ప్రభుత్వం 7 నెలల్లోనే 31వేల కోట్లతో రుణమాఫీ చేస–్తున్నామన్నారు. దేశ చరిత్రలోనే ఎప్పుడూ జరగని విధంగా రైతులకు మేలు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో దేశానికే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఇదే కాకుండా ఈ ఏడు నెలల్లోనే సంక్షేమానికి 30వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పుకొచ్చారు. ఆర్థిక నిపుణులు కష్టమని చెప్పినా.. ఇచ్చిన మాటకు కట్టుబడి ముందుకు సాగుతున్నామన్నారు సీఎం రేవంత్. రుణమాఫీ నిధుల విడుదలకు ప్రక్రియ కూడా మొదలైపోయిందన్నారు.

## కేంద్ర క్యాబినెట్ సమావేశం



అగ్రనేత న్యూస్ : ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ గురువారం సమావేశం కానుంది. గురువారం ఉదయం 10.30 గంటలకు కేంద్ర క్యాబినెట్ సమావేశం కానున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అయితే బడ్జెట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందు కేంద్ర క్యాబినెట్ సమావేశం కానుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.కేంద్ర బడ్జెట్ సమావేశాలు ఈ నెల 22న (సోమవారం) ప్రారంభం కానున్నాయి. ఈ నెల 23న (మంగళవారం) పార్లమెంటులో 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఆగస్టు 12న ఈ బడ్జెట్ సమావేశాలు ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో క్యాబినెట్ సమావేశంలో బడ్జెట్ సెషన్ నిర్వహణకు సంబంధించి చర్చ జరుగుతుందని మీడియా కథనాలు వెల్లడవుతున్నాయి.ఇదిలావుంటే ప్రధాని నరేంద్రమోదీ రేపు సాయంత్రం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయానికి వెళ్తున్నారు. అక్కడ సాయంత్రం 6 గంటలకు పార్టీ శ్రేణులతో ప్రధాని సమావేశం కానున్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా పార్లమెంట్‌లో పార్టీ అనుసరించబోయే వ్యూహంపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఉప ఎన్నికలు.. మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలపై కూడా ఈ సమావేశంలో పార్టీ శ్రేణులకు ప్రధాని దిశానిర్దేశం చేయనున్నారు.

## ఏపీ ప్రయాణీకులకు ముఖ్య అలెర్ట్

అగ్రనేత న్యూస్ : సికింద్రాబాద్ నుంచి వయా మిర్యాలగూడ, నడికుడి, గుంటూరు మీదుగా నడిచే నారాయణాద్రి, విశాఖ, చెన్నై ఎక్స్‌ప్రెస్ రైళ్లకు జూలై 19 నుంచి మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల రైల్వే స్టేషన్లలో



స్టాప్‌లను ఎత్తివేస్తున్నట్టు రైల్వే శాఖ అధికారులు ప్రకటించారు. కరోనా సమయంలో ఆయా స్టేషన్లలో నారాయణాద్రి, విశాఖ, చెన్నై రైళ్లను నిలపకూడదని రైల్వేశాఖ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఉమ్మడి నల్గొండ, గుంటూరు జిల్లాల ప్రయాణీకులు ఒక్కసారిగా ఆందోళనలు చేపట్టారు. ఇక అప్పటి ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా రైల్వే బోర్డు అధికారులతో చర్చలు జరిపి.. ఏడాది క్రితం ఈ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఆయా స్టేషన్లను స్టాప్‌లుగా ఏర్పాటు చేశారు. అప్పట్లో ఏడాది పాటు ఈ రైళ్లను ఆపేందుకు రైల్వే అధికారులు ఆదేశాలు ఇవ్వగా.. ఆ సమయం ఈ నెల 19న ముగియనుంది. అలాగే జూలై 19 నుంచి విశాఖ, నారాయణాద్రి, చెన్నై ఎక్స్‌ప్రెస్‌లకు ఐఆర్‌టీసీ మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల స్టేషన్లకు రిజర్వేషన్లు నిలిపివేసింది. అటు విశాఖ ఎక్స్‌ప్రెస్‌కు నల్గొండలో కూడా స్టాప్ ఎత్తివేశారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..!

### ఈ నెల 21 వరకు తెలంగాణలో అతిభారీ వర్షాలే.



తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా నవీపేటలో 154 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది. జానకంపేట, ఎడపల్లిలో 120 మిల్లీమీటర్లు, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో దహెగాంలో 137 మిల్లీమీటర్లకుపైగా వర్షం కురిసింది. ఈ క్రమంలో రాగల ఐదురోజులు తెలంగాణలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నెల 19 నాటికి పశ్చిమ మధ్య ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ విభాగం పేర్కొంది. బుధవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ ఈ మేరకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. గురువారం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. ఆదిలాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, మన్మకొండ, జనగాం, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నెల 21 వరకు ఉత్తర తెలంగాణతో పాటు పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యే ఛాన్స్ ఉందని వివరించింది.

### మహిళలకు ఫ్రీ బస్సు ప్రణాళికలపై

## ఏపీ కేబినెట్ కీలక చర్చ..



అగ్రనేత న్యూస్ : సీఎం చంద్రబాబు అధ్యక్షతన దాదాపు రెండున్నర గంటల పాటు కొనసాగిన కేబినెట్ భేటీలో.. పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ఇసుక పాలసీని రద్దు చేసిన ప్రభుత్వం.. కొత్త ఇసుక పాలసీకి ఆమోదం తెలిపింది. త్వరలో కొత్త ఇసుక పాలసీ విధివిధానాలు రిలీజ్ చేయాలని నిర్ణయించింది. ఆగస్టు 15 నుంచి అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించింది. మరోవైపు మహిళలకు ఫ్రీ బస్సు అమలు చేసే ప్రణాళికలపై కూడా కేబినెట్‌లో చర్చించారు. పౌరసరఫరాల శాఖ 2 వేల కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చేందుకు..కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కోసం ఎన్సీడీసీ నుంచి 3 వేల 200 కోట్ల రుణానికి ఆమోదం తెలిపింది. పంటల బీమా పథకానికి ప్రీమియం చెల్లింపుపై విధివిధానాలను ఖరారు చేసేందుకు కమిటీ వేయాలని కేబినెట్ నిర్ణయించింది. ముగ్గురు మంత్రులతో కమిటీని నియమించింది. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు. ఈ నెల 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ఏపీ కేబినెట్ నిర్ణయించింది. ఈ మధ్య ప్రభుత్వం వరుసగా రిలీజ్ చేసిన శ్వేతపత్రాలను కూడా అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రభుత్వ విధానాలు, పనితీరుపై కొత్త మంత్రులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. లోటు బడ్జెట్ ఉ ందని గ్రహించి మంత్రులు పనిచేయాలని.. శాఖలకు సంబంధించిన అంశాలపై ప్రతినెలా సమీక్ష చేయాలని సూచించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలి: కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్





**హబ్సిగూడ, జూలై 17( అగ్రనేత ):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలని హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ సూచించారు. ఈ మేరకు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని హబ్సిగూడ, డివిజన్ లోని గాంధీ గిరిజన బస్తీలో మున్సిపల్ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చేతన మాట్లాడుతూ పరిసరాలలో దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని, దోమకాటుకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చెత్తా చెదారం, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, ఇతర వస్తువులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిఇ చందన, ఎంటమాలజీ ఎ.ఇ. నరేష్ రెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్ బానోత్ రమేశ్ నాయక్, కొండేరు స్రవంతి, స్థానికులుమహిళా సమాఖ్య అధ్యక్షురాలు బానోత్ ఉమా, టీ పీక్లి, లక్ష్మి, ఆర్. పి.సరిత, స్వాతి, శానిటరీ జవాన్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గా గరిక సుధాకర్



**రామంతాపూర్, జూలై 17( అగ్రనేత ):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( టి యు ఎఫ్ ) మేడ్చల్ జిల్లా కన్వీనర్ గా రామంతాపూర్ కు చెందిన గరిక సుధాకర్ ను రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాసరావు నియమించారు. తెలంగాణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకున్న గరిక సుధాకర్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు భాస్కర్ రావు, అనంతలక్ష్మి, తాడూరి గగన్ కుమార్, దొమ్మటి కిరణ్, యాది రెడ్డి, కొండ స్వామి,నరేందర్ గౌడ్, కీర్తి శ్రీనివాసు, ఎరువా అశోకు.తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**– విద్యుత్ శాఖ ఏఈ బి కిరణ్ కుమార్ రెడ్డి**



**ఉప్పల్, జూలై 17( అగ్రనేత ):** లెన్స్ షిఫ్టింగ్, రోడ్ వైన్డింగ్ పనులు, శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 18వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఉప్పల్ భగాయత్ ఏ ఈ బి కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి రామ్ రెడ్డి నగర్ ఉప్పల్ ఐ డి ఏ సబ్ స్టేషన్ పరిధిలోని బాలకృష్ణ నగర్, కెసిఆర్ నగర్, సాయికృష్ణ నగర్, శ్రీ రామ కాలనీ, వెంకట సాయి నగర్, శ్రీనగర్ కాలనీ, అన్నపూర్ణ కాలనీ, సాబేరా కాలనీ, కురుమ నగర్, సత్యా నగర్, లక్ష్మీ శ్రీకాంత్ నగర్, కేటీఆర్ నగర్, భరత్ నగర్ రోడ్ నెంబర్ –10, శ్రీనగర్ కాలనీ, కామాక్షి పురం, వాసవి నగర్, రాంరెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు తమతో తమ సిబ్బందితో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పండుగ సాయన్న విగ్రహావిష్కరణకు తరలి వెళ్లిన రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్







**రామంతాపూర్, జూలై 17( అగ్రనేత న్యూస్ ):** పండుగ సాయన్న జన్మదిన సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా అన్వాడలో జరిగిన సాయన్న ముదిరాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు తరలివెళ్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పక్షాన అనునిత్యం పోరాడిన తెలంగాణ రాబిన్ హుడ్, పాలమూరు ముదిరాజ్ ముద్దుబిడ్డ పండుగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని, పేద ప్రజల పక్షాన అనునిత్యం పోరాడిన మహా మనిషి అని, ఆకలితో అలమటించే ప్రతి ఒక్కరిని దగ్గరకు తీసుకొని వారికి సహాయం చేసే గుణవంతుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు గౌరీ గణేష్ ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్ ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి నాయకులు కొల్లు బాలరాజు జన్మదిన వేడుకలు











**ఉప్పల్, జూలై 17( అగ్రనేత న్యూస్ ):** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కొల్లు బాలరాజు కురుమ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, వారి నివాసం దగ్గర ఏర్పాటు చేసిన జన్మదిన కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు మిత్రులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు కొల్లు బాలరాజును కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానం చేశారు, అనంతరము ఒళ్ళు బాలరాజు జన్మదిన పురస్కరించుకొని ఉప్పల్లో గల శ్రీ అభిసాయి దత్త అనాధాశ్రమంలో పిల్లలకు, పాఠశాల యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నిత్యావసర వస్తువులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొల్లు బాల్ రాజ్ మాట్లాడుతూ జన్మదిన వేడుకలు ఆ చిన్నారుల నడుమ జరుపుకోవడం ఎంతగానో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. అలాగే పిల్లలు మంచి చదువు చదివి దేశ పునర్నిర్మాణంలో పాలుపంచుకోవాలన్నారు, భావితరాలకు బాట వేయాలని పిల్లల ఉ

# నూతన ప్రభుత్వ న్యాయవాదిగా విగ్నేశ్వర్ రెడ్డి ని కలిసిన గద్ద క్రాంతి కిషోర్



**ఉప్పల్, జూలై 17( అగ్రనేత ):** రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోదరుడు మందుముల విఘ్నేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. వారిని గద్ద క్రాంతి కిషోర్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమం లో అనిల్ కుమార్ మరియు ఎన్ ఎస్ యు ఐ డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



సూర్యాపేట టౌన్, జూలై 17 (అగ్రనేత న్యూస్ ) : వివేకానంద వృద్ధాశ్రమ నిర్వాహకులు సవరాల సత్యనారాయణ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రముఖ నగరాలకు చెందిన దవాకానాల ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని వివేకానంద వృద్ధాశ్రమ నిర్వాహకులు సవరాల సత్యనారాయణ అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద వృద్ధాశ్రమంలో హైదరాబాద్కు చెందిన కంచి కామకోటి వారి శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి సంబంధిత వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్లు మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఆసుపత్రి ఆర్గనైజర్ బాలరాజు మాట్లాడుతూ ఆసుపత్రి ఆధ్వర్యంలో 30 లక్షలు కంటి ఆపరేషన్లు ఐదు కోట్ల మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని హైదరాబాద్కు తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించే నెల తరువాత మళ్ళీ వచ్చి వారిని పరీక్షించడం జరుగుతుందన్నారు. దూరప్రాంతాలకు వెళ్లి ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు రిషాయ్, వేదిక, పార్వతి, గోల్డెన్, సందీప్, వృద్ధాశ్రమ ట్రస్ట్ సభ్యులు తల్లాడ కృష్ణమూర్తి, బండి శ్రీనివాస్, కొత్త మల్లికార్జున్, కోటగిరి రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

# డ్రంక్ డ్రవ్ నిర్వహించిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు పర్యవేక్షించిన డిసిపి మనోహర్





**– ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో**

**ఉప్పల్, జూలై 17 ( అగ్రనేత):** ఉప్పల్ రింగ్ రోడ్ లో ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని ట్రాఫిక్ డిసిపి మనోహర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిసిపి మనోహర్ మాట్లాడుతూ మద్యం సేవించి వానలు నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మద్యం సేవించిన వారికి అవగాహన కల్పించేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మద్యం సేవించి వాళ్లను నడపరాదని ఎన్ని కార్యక్రమం నిర్వహించినప్పటికీని వారిలో మార్పు రావట్లేదని ఆవేద వ్యక్తం చేశారు. అనంతరం ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఉప్పల్ సర్కిల్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు అనేక నిర్వహిస్తున్నామని చెపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సూర్య నాయక్, ప్రమోద్ కుమార్,ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొహర్రం ముగింపు సంబరాల్లో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు





సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 17 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో ఒక నాలుగు రోజులు కొనసాగుతున్న మొహర్రం పండుగ సందర్భంగా బుధవారం తో ముగింపు తో గ్రామానికి చెందిన ఫుల్ రెడ్డి దొర మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు ఆధ్వర్యంలో జరిగిన మొహర్రం ముగింపు సంబరాల్లో పాల్గొన్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అఖిల్, శ్రీనివాస్ గౌడ్ , సంగారెడ్డి , మల్లయ్య, గొల్ల పాపని నర్సింలు, దత్తు రెడ్డి, పుట్టి నర్సింలు, పోషయ్య, గని పటేల్, బందెల్లి వెంకట్, పాల్గొన్నారు. అనంతరం గ్రామ నాయకులు మాట్లాడుతూ. బయలుదేరిన దుందేకుళ మసీదు బీపాత్మ పీర్ల, సర్కార్ మసీదు పీర్లు, గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు ఆడపడుచులు చిన్న పెద్ద తేడా లేకుండా పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొని ముగింపుతో అనంతరం వాడవాడలో తిరుగుతూ ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఆడుతూ పాడుతూ తిరిగి గ్రామ మంజీర ఒడ్డు కు బయలుదేరాయి.అనంతరం గ్రామంలో గల పలు మసీదు నిర్వాహకులు మాట్లాడుతూ. గత ఐదు రోజులుగా కొనసాగుతున్న మొహర్రం సంబరాల్లో పాల్గొన్న గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు చిన్నారులకు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మొహర్రం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన బదిలీపై వచ్చిన ఎస్ఐ డి సాయిలు ను సన్మానించిన నాగల్గిద్ది మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 17 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ద మండలం ఎస్ఐ గా బదిలీపై వచ్చిన నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ డి సాయిలు వారికి ఈ రోజు నాగల్గిద్ది మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ %జుఝఎం% చైర్మన్ శ్రీకాంత్,మాజీ జడ్పీటీసీ రూపీ సింగ్,మాజీ సర్పంచ్ గుండెరావు, మాజీ ఎంపీటీసీ పండరి నాథ్,సంజీవ్ పటేల్, పూదులల్,%జుఝఎం% వైస్ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ విట్టల్ రావు,మాజీ సర్పంచ్ శాంతయ్య స్వామి, మాజీ సర్పంచ్ అనిల్, మాజీ ఎంపీటీసీ నర్సప్ప,సంజీవ్ పటేల్ మాజీ సర్పంచ్,రాజు మాజీ చైర్మన్, ఓంకార్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సోపాన్ రావు,సంతోష్ పటేల్, సచిన్ పటేల్,పండరి ఔదాత్, స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన శాలువాతో సన్మానించారు.అనంతరం అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ మాట్లాడుతూ. సమస్యలపై పలు సూచనలు అడిగి తెలుసుకున్నారు తదుపరి నాగల్గిద్ద మండలం పరిధిలో శాంతిభద్రతలు కాపాడుతూ చట్టాల పైన ప్రజలకు అవగాహన సదస్సు కనిపించాలని పేర్కొన్నారు.స్థానిక ఎస్ఐ డి సాయిలు




మాట్లాడుతూ... ఎప్పుడూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి ఇబ్బందులూ ఉన్న వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

## మొహారం వేడుకల్లో పాల్గొన్న పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 17 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలం పరిధిలో చాప్తా కే జరిగే మొహరం వేడుకల్లో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ పాల్గొని మౌలాలి, హస్సన్ హుసేన్, బీబీ ఫాతమా పీర్ల ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా సోదరా భావం తో ప్రతిఒక్కరు పండుగ వేడుకలు నిర్వహించుకోవాలి అన్ని తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.




## సిపియం ఆద్వర్యంలో పాల్వంచ రాములు వర్ధంతి

అగ్రనేత ప్రతినిధి రామన్నపేటలి :తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు పాల్వంచ రాములు స్పూర్తితో ప్రజా పోరాటాలు



నిర్మించాలని సిపియం జిల్లా కమిటి సభ్యులూ జల్లల పెంటయ్య తెలిపారు. సిపియం నాయకుడు, తెలంగాణ సాయుధ పోరాటంలో పాత్ర వహించిన పాల్వంచ రాములు 18వ వర్ధంతి సందర్బంగా పట్టణ కేంద్రం బిసి కాలనీలో సిపియం టౌన్ కమిటి ఆద్వర్యంలో చిత్ర పటానికి పూలమాల వేసీ జోహార్లు అర్పించి అనంతరం మాట్లాడుతూ పాల్వంచ రాములు వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, భూసా-ామ్య దోపిడికి వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టి పోరాడిన యోదుడు. నిజాం సైన్యం గ్రామాల మీద పడి దోస్తున్నపుడు ఎదురు నిలిచి ఉద్యమించాడు. స్వతహాగా కళాకారుడిగా ఆటా పాటలతో ప్రజలను చైతన్యం చేశారు.రావి నారాయణరెడ్డి, ఆరుట్ల కమలాదేవి దళాల్లో చురుకుగా పని కనిపిస్తే కాల్చివేయాలనే నిర్బందాలను ఎదుర్కొన్నాడు. ఆజాంగా పేరు మార్చుకుని అజ్ఞాత జీవితం గడిపిన మహా నాయకుడు పాల్వంచ రాములు కడదాక ఎర్ర జండా వదలని విక్రమార్కుడన్నారు. పాల్వంచ రాములు జీవితాన్ని చరిత్ర పుస్తకాల్లో లిఖించాలని తెలిపారు వారి స్పూర్తితో మరిన్ని పోరాటాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రేడ్డి, టౌన్ కార్యదర్శి గాదె నరేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, నాయకులు కందుల హనుమంతు, గొరిగె సోములు, మునికుంట్ల లెనిన్, పాల్వంచశంకర్, లక్ష్మి, వెంకటేశం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాయుడు సత్యనారాయణకి శుభాకాంక్షలు తెలియజేసిన డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



ఖమ్మం అగ్రనేత నాయుడు సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేసిన గిడ్డంగుల శాఖ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గారికి శుభాకాంక్షలు తెలియజేసిన డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర హస్త కళల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ గా హైదరాబాద్ లో ఆర్.టీ.సి క్రాస్ రోడ్లో హస్తకళ భవన్ లో భాధ్యతలు స్వీకరించిన నాయుడు సత్యనారాయణ గారిని డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వ-రరావు గారు సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసి, పూల మొక్కను బహుకరించారు...వీరితో పాటు అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పోడేం వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు,ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జావీద్ పాల్గొన్నారు

## కీలక సంస్థల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

కూసుమంచి అగ్రనేత: "కీలక" సంస్థల ఏర్పాటుకు దయాకర్ రెడ్డి స్థలాల పరిశీలన ఖమ్మం రూరల్ : పాలేరు నియోజక వర్గ పరిపాలన సౌలభ్యం కోసం. నాణ్యమైన విద్యను అతి తక్కువ ఖర్చు కే అందించేందుకు. కులమత బేధాలు లేకుండా గురుకులాలు అన్ని ఒకే చోట ఉండేలా చొరవ చూపుతున్నారు పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.... ఇందులో భాగంగా మంత్రి సూచనల మేరకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను బుధవారం పరిశీలించారు. ఏసీపీ కార్యాలయం , రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర నియోజక వర్గ కార్యాలయాలు అన్ని ఒకే చోట ఉంటే పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందనే సదుద్దేశంతో ఖమ్మం రూ-రల్ మండలం తరుణి హాట్ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అతి తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన స్వామి నారాయణ స్కూల్ యా-జమాన్యానికి స్థలాన్ని ఇచ్చేందుకు శ్రీ సిటీ దగ్గర్లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఇందుకోసం తిరుమలాయపాలెం మండలంలోని మరో స్థలాన్ని కూడా పరిశీలించనున్నారు. అదేవిధంగా పొన్నెకల్




లో ఇంటిగ్రేటెడ్ గురులాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు అన్ని ఒకే చోట ఉండి కులమత బేధాలు అనేవి లేకుండా ఉంటాయనేది ప్రభుత్వ సదాభిప్రాయం. వీలైనంత త్వరగా మంత్రి పొంగులేటి చొరవతో వీటిని ఫైనల్ చేసి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ , శాఖమూరి రమ-ేష్ , జొన్నల గడ్డ రవి, కొప్పుల చంద్ర శేఖర్, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన

### జైపాల్ కు అభినందనలు తెలిపిన. ఎంపీ సురేష్ షేట్కార్.

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 17 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: హైదరాబాద్ తెలంగాణా రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్బంగా బుధవారం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేస్తు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మురికి కాలువలు శుభ్రం చేయిస్తున్న




### మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 17 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణంలోని శాస్త్రి నగర్ లోని మూల మలుపుల వద్ద మురికి కాలువలో నిండిన మురికిని మున్సిపల్ సిబ్బంది ద్వారా పరిశుభ్రం చేయిస్తున్న మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ సెట్ కార్ కమిషనర్ జగ్జీవన్ వైస్ చైర్మన్ దారం శంకర్ ఆదేశాల మేరకు వివిధ వార్డుల్లోనూ మురికి కాలువలో ఉన్న మురికిని సిత్తాచదారమును పిచ్చి మొక్కలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు మురికిన తొలగించిన అనంతరం ఇరువైపులా బ్లీచింగ్ పౌడర్ ను వేయిస్తున్నట్లు ఆయన తెలిపారు మున్సిపల్ అధికారులు ఇచ్చిన ఆదేశాలను సూచనలను పట్టణ ప్రజలందరూ గమనించి జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు వర్షాకాలం కారణంగా మురికి కాలువలు నిండిన మురికి కారణంగా దుర్వాసన దోమలు వ్యాపించి అనారోగ్యాల గురి అయ్యే ప్రమాదం ఉంటుందని అందువల్ల పట్టణ ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించాలని పై అధికారుల ఆదేశాలు ఉన్నాయని మున్సిపల్ అధికారులకు సిబ్బందికి సహకరించాలని ఆయన పేర్కొన్నారు ప్రతివాడలోను మురికిని తొలగించే కార్యక్రమం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## మహిళా కమిషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నేరెళ్ల శారదా అభినందనలు తెలిపిన :ఎంపీ సురేష్ షేట్కార్.



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 17 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ :హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా శ్రీమతి నేరెళ్ల శారదా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్బంగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ మరియు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేస్తు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ సిబ్బందిని అభినందించిన రాచకొండ సిపి సుధీర్ బాబు

ఐపిఎస్ విధి నిర్వహణలో సమయ స్పూర్తిని ఇలాగే కొనసాగించాలని



రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ గారుసూచించారు. వ్యక్తి ప్రాణాలు కాపాడిన వనస్థలిపురం ట్రాఫిక్ సిబ్బందిని రాచకొండ కమిషనరేట్ నెరెడ్మెట్ కార్యాలయంలో సిపి వారిని రివార్డు లతో అభినందించారు .ఈ 15 వ తేదీన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లేల గుడా రోడ్డు వద్ద కడ్తాల్ వెళ్తున్న వెంకటేష్ అనే వ్యక్తి తన మహేంద్ర కారులో ఏసీ నుండి అకస్మాత్తుగా మంటలు రావడంతో, అది గమనించిన అక్కడే విధులు నిర్వహిస్తున్న వనస్థలిపురం ట్రాఫిక్ సిబ్బంది నర్సింగ్ రావు, కృష్ణ మరియు సాయిరామ్ లు కారు నడుపుతున్న వ్యక్తిని అప్రమత్తం చేసి, కారు ఆపి అతని ప్రాణాలు కాపాడారు. వెంటనే మంటలు ఎక్కువగా రావడంతో అటుగా వాహనాలు వెళ్లకుండా ఆపడంతో ఎవరికి ప్రాణ నష్టం జరగలేదు. వెంటనే ఫైర్ సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి, ఆలస్యం చేయకుండా, అటుగా వెళుతున్న ఒక వాటర్ ట్యాంకర్ తో మంటలు అదుపులోకి తీసుకుని రావడానికి కృషి చేశారు. తక్షణమే స్పందించి, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా వ్యవహరించిన ట్రాఫిక్ సిబ్బంది సమయస్పూర్తి ని అభినందించిన కమిషనర్ గారు ముందు ముందు కూడా విధి నిర్వహణలో ఇదే స్పూర్తిని కొనసాగించాలని సూచించారు. %ాదీ ఛీఝస్త్రుతీ% ట్రాఫిక్ డిసిపి శ్రీ. %ఎ%. శ్రీనివాస్ గారు మరియు వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ %ణ%. వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ తదితరలు పాల్గొన్నారు.







## పలు కుటుంబాలను పరామర్శించిన తుంబురు దయాకర్ రెడ్డి

కూసుమంచి అగ్రనేత: కూసుమంచి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన తుంబూరు దయాకర్ రెడ్డి కూస-ుమంచి మండలంలోని ఈశ్వర మాదారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి తండ్రిగారు ఇటీవల కాలం మన అనారోగ్యంతో మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి క్యాంపు కార్యాల ఇంచార్జ్ దయాకర్ రెడ్డి గారు ఈశ్వర మాదారం గ్రామంలో సూర్యనారాయణ రెడ్డి గారి తండ్రి దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అదేవిధంగా జుజ్జుర్రావుపేట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శేఖర్ రెడ్డి గారి తల్లి దశదినకర్మకు హాజరై వారు తల్లి చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక మండల జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గంగానమ్మ తల్లికి ఆషాడం సారె.

చింతలపూడి అగ్రనేత న్యూస్ : ఏలూరు జిల్లా కామవరపుకోట కొత్తూరు లో గంగానమ్మ తల్లి అమ్మవారికి ఆషాడ మాసం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు సారె సమర్పించారు. వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ సారె సమర్పించినట్టు భక్తులు తెలిపారు. ముందుగా చెక్ పోస్ట్ సెంటర్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద నుండి సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయం మీదుగా భక్తులు సారె తో మేళ తాళాలతో ఊరేగింపుగా గంగానమ్మ ఆలయం వద్దకు బయలుదేరి వెళ్లారు. పలు రకాల పిండి వంటలు, స్వీట్లు పెద్ద ఎత్తున మహిళలు స్వయంగా తయారు చేసుకుని తీసుకువచ్చి గంగానమ్మ తల్లికి సారే సమర్పించారు. ఈ కార్యక్రమంలో యన్నంశెట్టి సుజాత,




జల్లి తేజ, సవరం సాయి, సిరిగినేటి మాధవి, మద్దె లక్ష్మీదేవి, బొబ్బిలి వీరబాబు, తారక శ్రీనివాసరావు, గరగా నరసింహారావు, బండారు ప్రసాద్, మున్నంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మొహరం పండుగ వేడుకలు

కూసుమంచి అగ్రనేత: కూసుమంచి మండలంలో పలు గ్రామాల యందు మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించారు తొమ్మిది రోజులు ఘనంగా సంబరాలు నిర్వహించి మొహరం పండుగ జరుపుతారు దానితోపాటు తొలి ఏకాశి దేవాలయాల్లో పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు



## బోరంచ గ్రామంలో మొహర్రం ముగింపు సంబరాలు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 17 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో ఒక నాలుగు రోజులు కొనసాగుతున్న మొహర్రం పండుగ సందర్భంగా బుధవారం తో ముగింపు తో గ్రామానికి చెందిన ఫుల్ రెడ్డి దొర మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు ఆధ్వర్యంలో బయలుదేరిన దుందేకుళ మసీదు బీపాత్మ పీర్ల , సర్కార్ మసీదు పీర్లు, గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు ఆడపడుచులు చిన్న పెద్ద తేడా లేకుండా పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొని ముగింపుతో అనంతరం వాడవాడలో తిరుగుతూ ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఆడుతూ పాడుతూ తిరిగి గ్రామ మంజీర ఒడ్డు కు బయలుదేరాయి.అనంతరం గ్రామంలో గల పలు మసీదు నిర్వాహకులు మాట్లాడుతూ....గత ఐదు రోజులుగా కొనసాగుతున్న మొహర్రం సంబరాల్లో పాల్గొన్న గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు చిన్నారులకు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మొహర్రం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కునూరు సాయికుమార్ గౌడ్

అగ్రనేత ప్రతినిధి రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన కునూరు లక్ష్మయ్య, అకాల మృతికి చింతిస్తూ కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్, మృతుని కుటుంబ సభ్యులకు, పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు, వీరి వెంట పాల్గొన్నవారు, గోగుసత్తయ్య యాదవ్, కునూరు నరేష్ గౌడ్, కునూరు రాజు, నేరటి రమేష్, కునూరు వెంకటేష్, కునూరు నరేష్, బైకానీ నరేష్, జేల్లా



శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మానవసేవే మాధవసేవ సభ్యులు.



క్యూ న్యూస్ ద్వారా బాలుడి వైద్యానికి పదిహేను వేల రూపాయలు బాలుడి తండ్రికి అందజేత.

అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, సైదోని గడ్డ తాండ కి చెందిన మోహన్ నాయక్ తన 13 సంవత్సరాల కుమారుడి వైద్యం కోసం తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ ద్వారా సోమవారం ప్రత్యేక ప్రసారంలో సహాయాన్ని కోరడం జరిగింది. సదరు విషయాన్ని మల్కాజిగిరి కి చెందిన మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, గ్రూప్ సభ్యులకు తెలియజేయడంతో, గ్రూప్ సభ్యుల సహకారంతో బుధవారం బోడుప్పల్ లో క్యూ న్యూస్ కార్యాలయానికి వెళ్లి క్యూ న్యూస్ ప్రతినిధులు శ్యామ్, సుదర్శన్ గౌడ్ సమక్షంలో బాలుడి తండ్రి మోహన్ నాయక్ 10వేల రూపాయల చెక్కుతో పాటు 5 వేల రూపాయల నగదును తన కుమారుడు వైద్యం కోసం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ, క్యూ న్యూస్ ప్రత్యేక ప్రసారంలో మోహన్ నాయక్ తన కుమారుడు వైద్యం కోసం పడుతున్న వేదన చూసి ఉడతా భక్తిగా తమ ట్రస్టు ద్వారా సహాయాన్ని అందించి, మరో నలుగురిని సహాయాన్ని చేసేదానికి ప్రేరేపించాలని స్వయంగా క్యూ న్యూస్ కార్యాలయానికి వెళ్లి తమ వంతుగా సహాయాన్ని అందివ్వడానికి నిర్ణయించుకున్నామని అన్నారు. బాలుడు వైద్యం కోసం సహాయం అందించిన మానవసేవే మాధవసేవ ప్రతినిధులకు బాలుడు తండ్రి మోహన్ నాయక్ తో పాటు క్యు న్యూస్ ప్రతినిధులు శ్యామ్, సుదర్శన్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ ప్రతినిధులు కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, ఉదారి సత్యనారాయణ యాదవ్, జంగాల శ్రీరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చేతులు ఎత్తేసిన కనకదుర్గ చిట్ ఫండ్ ను ప్రభుత్వం చర్య తీసుకోవాలి...!




చిట్టి డబ్బులు కట్టిన కస్టమర్ ను మొండిచే చూపిస్తున్న యజమాన్యం..!
చిట్టి డబ్బులు బాకీ ఉన్న కస్టమర్ ను ఫోను ద్వారా బెదిరింపులు
నువ్వు చిట్టి డబ్బులు కట్టకపోతే నీ షూరిటీ దారిని నోటీసు పంపుతామని యాజమాన్యం వేధింపులు
ఎవరు చెప్పుకుంటారు చెప్పుకోండని మాకేం పర్వాలేదు అంటున్న య-ాజమానియం

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 17 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా బుధవారం శాసనసభ నియోజకవర్గ కేంద్రమైన మోసం చేసిన చిట్ ఫండ్ పైన చర్యలు తీసుకోండి. కనుకదుర్గ చిట్ ఫండ్ మోసం చేసి అమాయకులకు ఇబ్బంది కి గురిచేసిందని భాదితులు ఆరోపిస్తున్నారు. జాహిరాబాద్ సంగారెడ్డి లలో ఆఫీస్ ఏర్పాటు చేసి ఏజెంట్ ల ద్వారా నేల నేల డబ్బులు కట్టే విదంగా సభ్యులకు చెప్పి చిట్టీలు ఏజెంట్ల ద్వారా కట్టించు కున్నారు. కొన్ని నెలలు గా కట్టిన తరువాత కొందరు చిట్టీ లేపారు కొందరు లేపలేదు. అంత లోనే కనుక దుర్గ చిట్ ఫండ్ చేతులెత్తేసింది చిట్టీ లేపిన వారికీ ఫోన్ చేసి డబ్బులు కట్టాలి అని వేధింపులు గురి చేస్తున్నారు ఎవరికి కట్టాలి ఎక్కడ కట్టాలి అని అడుగుతే వరంగల్ హన్మకొండ హెడ్ ఆఫీస్ లో కట్టాలి అని చెబుతున్నారు. కట్టిన వాటి లెక్క లేదు ఫైన్ తో ఇంత కట్టు లేకపోతే షూర్టీ పెట్టిన వారికీ నోటీసు లు పంపుతా ము అని భయపెడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేస-ుతున్నారు. వారి ఇష్టం ప్రకారం అధిక ఫైన్.వేసి సభ్యులకు బెదిరింపులు గురి చేయడం దురుష పదజాలం ఫోన్ ల ద్వారా ఇబ్బందులు కల్గిస్తున్నారు. చిట్టీ లేపని సభ్యులకు ఆఫీస్ చుట్టూ తింపు కొని కట్టిన మొత్తం డబ్బులనుండి కట్ చేసి ఇస్తాం అని చెప్పడం లేకపోతే మా రేటు ప్రకారం ప్లాట్లు తీసుకోండి అని చెబుతున్నారు అని వారు కన్నీళ్లు పెడుతున్నారు. చిట్ ఫండ్ యాజమాన్యం తీరు చుస్తే ఎవరు ఏమి చేసిన మాకేమి భయం లేదు మేము చెప్పింది సభ్యులు వినాలి అనిచెబుతున్నారు. డబ్బులు కట్టేవారి నుండి 100కు నెలకు 18రూపాయలు వడ్డీ తో చెల్లించాలి చిట్ ఫండ్ యాజమాన్యం చెల్లించే డబ్బులు కట్ చేసి ఇవ్వడం పై సభ్యులు అగ్రహం వ్యక్తం చేసుతున్నారు. మోసం చేస్తున్న కనుక దుర్గ చిట్ ఫండ్ పైన ప్రభుత్వం చర్యలు తీసుకొని భాదితులకు ఆదుకోవాలని డబ్బులు కట్టడానికి నేల నేల సౌకర్యం కల్పించి అన్యాయం చేసిన యాజమాన్యం పైన కఠిన చర్యలు తీసుకోవాలి అని భాదితులు కోరుచున్నారు.

## తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్మన్ కు అభినందనలు తెలిపిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 17 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: హైదరాబాద్ లోని మహిళ కమిషన్ కార్యాలయంలో నూతనంగా రాష్ట్ర మహిళ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి నెరేళ్ల శారదా వారికి బుధవారం నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేస్తు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి హయాంలో మహిళల హక్కుల అమలు బలంగా ఏర్పడలని మన ఆడబిడ్డల హక్కులను కాపాడుకునే మరియు అడబిడ్డల చదువుల ప్రక్రియలో నేను మీ వెంట ఉంటానని చైర్మన్ తెలిపారు...



## దశదినకర్మ హాజరైన తుంబూరు దయాకర్ రెడ్డి

కూసుమంచి అగ్రనేత: జుజ్జులరావు పేట గ్రామంలో దన దిశ కర్మకి హాజరైనపొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తంబూరి దయాకర్ రెడ్డి పర్యటన జుజ్జులరావుపేటగ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు శేఖర్ రెడ్డి గారి తల్లి దన దిశ కర్మ హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. జుజ్జులరావుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కణతాల నాగయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, హాఫీజుద్దీన్ ,జొన్నలగడ్డ రవి, మంకిన వాసు, రమేష్ రెడ్డి, పెంద్ర అంజయ్య, చాట్ల పరశురాం మాజీ ఎంపీపీలు, బానోత్ శ్రీనివాస్,ఎడవల్లి ముత్తయ్య, మహిళా



నాయకురాలు వినోద మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## ఘనంగా బీఆర్ఎస్ యువ నాయకులు మోహన్ రాథోడ్ జన్మదిన వేడుకలు



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధ: జహీరాబాద్ సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిది జహీరాబాద్ మండలంలోని శేకపూర్ తండాకు చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు మోహన్ రాథోడ్ జన్మదిన వేడుకలు మంగళవారం నాడు పట్టణ పరిధిలోని ఐడిఎస్ఎమ్టీ కాలనీలోని మోహన్ రాథోడ్ గెస్ట్ హౌస్ వద్ద ఘనంగా జరిగింది. జన్మదిన వేడుకల్లో భాగంగా జహీరాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తట్టు నారాయణ బృందం పూలమాల శాలువకప్పి బొకేతో ఘనంగా సన్మానించారు. అనంతరం తట్టు నారాయణ మాట్లాడుతూ యువ నాయకులు మోహన్ రాథోడ్ శేషా జీవితం ఆయుష్షు ఆరోగ్యాలతో ఉండి జీవితాంతం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జహీరాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తట్టు నారాయణ, ఇప్పేపల్లి సహకార బ్యాంక్ చైర్మన్ దాసరి మాష్చెందర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు హీరు రాథోడ్, సర్పంచులు చిన్నారెడ్డి, గోపాల్ మిర్జామ్ పల్లి, కెషు రాథోడ్, మాజీ కౌన్సిలర్లు అబ్దుల్లా శాంతి నగర్ (బీఆర్ఎస్), మోతీరం రాథోడ్, పగిడిమర్రి రాములు నేత, సీనియర్ నాయకులు శేకపూర్ విజేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి శేకపూర్, విశ్రాంత ఆప్కారి శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవయ్య, వేణు పవార్, చవాన్ నరేష్ నాయక్, భీం రావు ఉగ్గేల్లి, మాజీ ఎంపిటిసి ప్రేమ్ సింగ్, సంజీవ్ రాథోడ్, నాయకులు, స్నేహితులు పాల్గొన్నారు.

## కొత్త నేర చట్టాలపై అవగాహన అవసరం




కూసుమంచి అగ్రనేత : అడ్వకేట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కొత్త నేర చట్టాలు పై అవగాహన సదస్సు ఖమ్మం నగరంలోని శ్రీ శ్రీ హెూటల్లో ఘనంగా ప్రారంభమైంది ఈ అవగాహన సదస్సుకు ప్రధాన వక్త గా సీనియర్ న్యాయవాది చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ మామిడి హనుమంతరావు. అతిథులుగా హైకోర్టు న్యాయవాది ఈశ్వర ప్రగడ హరిబాబు, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్ రావు హాజరయ్యారు అవగాహన సదస్సు నిర్వాహకులు సీనియర్ న్యాయవాది బిచ్చాల తిరుమలరావు, సోహాస్ సొసైటీ అధ్యక్షుడు తాళ్లూరు దిలీప్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైంది ఈ అవగాహన సదస్సులో కొత్త నేరచట్టాలైన భారతీయ న్యాయ సంహిత మరియు భారతీయ నాగరిక సంహిత మరియు భారతీయ సాక్షా అధినీయం చట్టాలపై చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ మామిడి హనుమంతరావు అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత ఐపీసీ లోని కొన్ని సెక్షన్స్ ని తొలగించి కొత్తగా భారతీయ న్యాయ సంహిత లో కొత్త సెక్షన్స్ చేర్చారన్నారు. స్థానంలో భారతీయ నాగరిక సంహిత కొత్త చట్టాన్ని తీసుకొని వచ్చారన్నారు. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో భారతీయ సాక్ష అధినేయం అనే చట్టాన్ని తీసుకొని వచ్చి పలు చేర్పులు మార్పులు చేశారన్నారు. న్యాయవాదులకు ముఖ్యంగా యువ న్యాయవాదులు ఈ కొత్త నేర చట్టాలను అవగాహన కలిగి ఉండాలని తద్వారా సామాన్య ప్రజలకు చట్టాల పట్ల సామాజిక అవగాహన కల్పించాల్సిన బాధ్యత న్యాయవాదులదే అన్నారు న్యాయవాదులు నిత్య విద్యార్థులుగా ఎప్పుడు అధ్యయనం చేయాలన్నారు. ఈ అవగాహన సదస్సుకి సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి పూజలు

సూర్యాపేట టౌన్, జూలై 17 (అగ్రనేత న్యూస్) : ఉగాది తర్వాత వచ్చే పండుగలలో మొదటి పండగ అయిన తొలి ఏకాదశి వేడుకలను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి పంచామృతములతో అభిషేకం నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి తమ అస్వహస్తాలతో అభిషేకం చేసుకునే విధంగా ఏర్పాటు చేశారు. తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా సామూహికంగా శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సోమ శ్రీశైలం దేవర్శెట్టి సోమయ్య యామా వెంకటేశ్వర్లు బ్రాహ్మణపల్లి దేవి దత్తు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, కనక రత్నం జగదీశ్వరి దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా తహసిల్దార్ రోడ్డులోని శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడి రైతులంతా సుఖసంతోషాలతో ఉండాలని



స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే ఈరోజు పట్టణంలోని పలు దేవాలయాల్లో పూజలు తొలి ఏకాదశి సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, సాయిబాబా దేవాలయంలో భక్తులు తెల్లవారి నుండి పోటెత్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా దేవాలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఆర్మూర్ శ్రీ సరస్వతీ విద్యా మందిర్ అభివృద్ధికి సహాయ పడతా

**-ఆర్మూరు ఏం ఎల్ ఏ పైడి రాకేష్ రెడ్డి**

ఆర్మూరు ,జూలై 17 అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :ఆర్మూరు పట్టణం లోని టీచర్స్ కాలని మరియు గొల్బంగ్ల లో గల శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాల కు పూర్వ వైభవం రావాలని,తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎం ఎల్ ఏ పైడి రాకేష్ రెడ్డి తెలిపారు.అంకాపూర్ లో గత కొన్ని సంవత్సరాల క్రితం శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాల నడిచిన విషయం మరియు దానికి తన వంతు సహాయ సహకారాలు అందించిన విషయం తెలపడం జరిగినది .సరస్వతీ శిశు మందిరాలు ప్రస్తుత సమాజానికి చాలా అవసరం అని కొనియాడారు. ఏం ఎల్ ఏ పైడి రాకేష్ రెడ్డి నీ కలిసి పాఠశాల యొక్క స్థితి గతులను జిల్లా కార్య దర్శి రవినాథ్,మేనేజ్మెంట్ భాను తేజ ,పాఠశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ ముద్రకోల తెలియ జేయడం జరిగినది.



Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co